# కిడాంబికి – కృతజ్ఞతాభివందనములు

–"సాయిలక్ష్మి

**శ్రీరఘనాద్ కిడాంబి** అంబరమున కేగె నన్న
ఔరా! దేవర కేమి కొరవ జేసితి మన్న?

పరదేశమ్మున "తెలుగు జ్యోతి" వెలిగించి, ఇచ్చె
స్వరూపమ్ము "తెలుగు తల్లి"కి, అక్షరమాల గట్టి
కూరుపు జేసె"తానాసావనీరు(2001)ను తనవారితో
అరుదైన పొట్టి "తెలుగు భాండాగారము" గ, పట్టు బట్టి

ఏరెను తెలుగు మధుర గాన మాలలను,
వరవగ వెదజల్లె నలుగురిలో, ప్రభను చేపట్టి
కురుపించిన తెలుగు కథాకవితలను తెనిగించెను
పరులవని తలవక, ఆదరించె ఒడుపున బట్టి

వరవడిగా గా వ్రాసె కవిత చందోబద్దముగా
అరుదుగ మార్పుజేసె నూతన కవితను కలం బట్టి
ఓరిమితో ఆదరించె చిరుకవులను , కథకులను
కూరిమితో పెంచె ఈ "సాయిలక్ష్మి"ని, చేయిబట్టి

వేరెవేరు దేశముల కేగి వారూ, వీరని తలవక
తరలి రమ్మనె తెలుగువారిని తమ ఇంటికి గట్టిగ,
హరి సేవగ ఆదరించె, ఆతిధ్యమిచ్చె, బహుమతులిచ్చె.
కోరినంత, తోచినంత విరాళములిచ్చె ,ఒట్టు పెట్టి(న)

సూర్యదేవర సౌజన్యమును పంజారము జేసె పలువురికి,
పరదేశాల సొలారు ప్లేట్లను అమ్మకం జేసె ఈ పొట్టి
పరమును చేరుటకు తీర్ధయాత్రలు జేసె, గంగలలో మునిగె,
జేరెను సూర్యదేవరను అంతరిక్షమున, సావాసము బట్టి.

ఊరివారు, తెలుగువారు కూడబలికిరి, వాపోయె
ఔరా! సూర్యదేవర కేమి కొరవ జేసితిమన్న? కన్నీరు పెట్టి.
కోరెను "సాయిలక్ష్మి" ఆతని ఆత్మశాంతికి, దోసిలి పట్టి
అర్పించె కృతజ్ఞతాభివందనములు **శ్రీరఘునాద్**కి .